



# మరదలా! మరదలా!!

— ఆకుమళ్ళ పద్మరాజ్యలక్ష్మి

**వాతావరణం ఆహ్లాదంగా ఉంది. చల్లని సాయంకాలమది.**
**పాతకాలం నాటి ఆ ఇల్లు విశాలంగా ఉంది. ఇంటి బయట వాకిలికి ఇరువైపులా కాంపౌండ్‌లో నే రెండు పెద్ద అరుగులు ఉన్నాయి.**

ఒక అరుగుపై ఒక బక్క పల్చని వ్యక్తి కూర్చుని ఉన్నాడు. అతని వయసు పాతికకి, ముప్ఫయ్‌కి మధ్యలో ఉంటుంది. గాలి వీస్తే పడిపోయేలా ఉన్నాడతను. అతని ముందు నేల మీద ఓ పదిమంది ఆడపిల్లలు వీణలు వళ్ళో పెట్టుకుని ఉన్నారు. అతడు తొడపై తాళం వేస్తూ పాడుతూంటే వాళ్ళు వాయిస్తున్నారు.

భర్త ఆ ఆడపిల్లల దగ్గర ఏమైనా వెర్రివేషాలేస్తాడేమోనని భార్య ఆభరణమ్మ బియ్యం చెరుగుతూ ఆయన్ని ఓరకంట గమనిస్తోంది. ఆవిడ ఆయనకి డబుల్ ఉంది.

గగనమేఘం భార్యకి ఎంతైనా దడుస్తాడు

రెండో అరుగుపై అండర్‌వేర్ తప్ప వంటి మీద మరేమీలేని ఆరేళ్ల పిల్లు వెల్లకిలా పడుకునే కాలుపై కాలు వేసుకుని; చందమామని తలక్రిందులుగా పట్టుకుని అందులోని కథని బిగ్గరగా చదువుతోంది.

"ఒక ఊర్లో ఒక రాజు. ఏడుమంది పిల్లవాండ్లు. తాయిలం కొనుక్కుంటూంటే అబ్బయింది...."

"పాపా! వీచికా! అరవద్దమ్మా! నాకు క్లాసుంది" అన్నాడు కూతుర్ని ఉద్దేశించి మృదువుగా.

భార్య చేటతో బైటికొచ్చి "ఏమిటిట అరిస్తే?" అంది ఒక కాలు ముందుకు చాచి, నడుముపై చేయి పెట్టుకుని.

"అవును. ఏమిటిట అరిస్తే? ఏమీ లేదు. అరవచ్చు" అనేసి తిరిగి పాఠం చెప్పడంలో మునిగిపోయాడు.

వీచిక మెల్లగా లేచి వచ్చి కళ్ళు మూసుకుని ఆనందంగా వీణ వాయిస్తున్న ఆ ఆడపిల్లల జడల రిబ్బన్లన్నీ తండ్రి షేవింగ్ బాక్స్ నుంచి తీసిన బ్లేడుతో కట్ చేసి తీసుకుని ఇంట్లో కెళ్ళి తల్లికి చూపింది.

"అమ్మా! చూడు. ఈ రంగురంగుల రిబ్బన్లని నా బొమ్మలకు అతికిస్తాను."

"నా తల్లే, నా బంగారే"

ఆభరణ కూతుర్ని ఎత్తుకుని ముద్దులాడింది. కూతురేం చేసినా ఆవిడకి ముద్దే. కూతురిపై ఈగ వాలినా ఆమె సహించలేదు

ఇంతలో పిల్లల్ని పంపించేసి గగనమేఘం లోనికొస్తూ అన్నాడు–

"తప్పమ్మా! అలా వాళ్ల రిబ్బన్లని కత్తిరిస్తే వాళ్లకి కోపం రాదూ?"

"పిల్లముండని ప్రతిదానికీ తప్పు పడతారేం?మీరు చిన్నప్పుడు చుట్టుప్రక్కల ఇళ్లవారిని ఎంత సతాయించలేదు? ఉన్న ఒక్కగానొక్క పిల్లని అనుక్షణమూ దండిస్తారేం?"

"అవును. ఎందుకు దండించాలి? కూడదు కదా?" అంటూ స్టూడెంట్స్ పెట్టి పోయిన పుస్తకాల్లో క్రొత్త సంగీతం పాఠాలు వ్రాయడానికి ఉపక్రమించాడు.

"బంగారూ! ఉదయం స్కూలుకి వెళ్లేటప్పుడు ఏం తాయిలాలు తీసికెళ్తావు?" అనడిగింది కూతుర్ని.

"అమ్మా! నాకు పాకం పప్పులు, బజ్జీలు కావాలి" అంది వీచిక.

ఆ పిల్లకి తల్లిని 'అమ్మా' అని, తండ్రిని 'నాన్నీ' అని అనడం అలవాటు.

"నా తల్లే, నా కొండే, అలాగే"

ఆపి ప [illegible] ఆభరణమ్మ.

వీచికకి తల్లిదండ్రుల పోలికలు సమంగా వచ్చాయి. తండ్రికి లాంటి పెద్దకళ్ళు, తల్లికి లాంటి చక్కటి ముక్కు ఉన్నాయి. అంతేకాక తండ్రికిలాంటి కొద్దిపాటి మెతకదనంతో పాటు అవసరమైతే అనుకున్నది సాధించగల తల్లి గయ్యాళితనం కూడ ఉంది. ఒక్కొక్కసారి తల్లి అలుసు చూసుకుని తండ్రి మీదికి కూడ విపరీతంగా విజృంభిస్తుంది

మరుసటి రోజు ఆభరణమ్మ కూతురికి స్నానం చేయించి నీలం ఫ్రాకు వేసింది. రెండు జడలు వేసి నీలం రిబ్బన్లతో పైకి కట్టింది. దిష్టి తగలకుండా దిష్టిచుక్క పెట్టింది. ఫ్రాక్ జేబుల్లోనూ, బేగ్‌లోనూ తాయిలాలు కుక్కింది

"అది చదువుకోవడానికా, తినడానికా స్కూల్‌కి వెళ్ళేది?" అన్నవాడల్లా గగనమేఘం భార్య కళ్ళెర్ర జేయడంతో నోరు మూసుకున్నాడు.

ఆభరణమ్మ కూతురికి లెక్కలేనన్ని ముద్దులు పెట్టి స్కూల్‌కి సాగనంపింది.

అరగంట తర్వాత గగనమేఘం దొడ్లోకెళ్ళి చెట్లకు పాదు చేస్తుంటే అతడిపై మిరపకాయలు టపటపా పడ్డాయి. తలెత్తి చూస్తే మేడపై కూర్చుని బజ్జీలు తింటూన్న కూతురు కనిపించింది.

భార్యని పిలుచుకు వచ్చి చూపించాడు.

"మనము రోజూ స్కూల్‌కి వెళ్తుందనే అనుకుంటున్నాము. చూడు, స్కూల్ ఎగ్గొట్టి తాయిలాలు తింటూంది" అన్నాడు.

ఇద్దరూ మేడ ఎక్కి కూతుర్ని సమీపించారు.

ఆభరణమ్మ భర్తని మాట్లాడనివ్వక, కూతుర్ని ఆప్యాయంగా దగ్గరికి తీసుకుని "బేబీ! నీకు స్కూల్‌కి వెళ్ళబుద్ధి కావడం లేదా?" అంది

వీచిక బోరున ఏడుస్తూ "నాకు స్కూల్‌కి వెళ్ళబుద్ధి కావడం లేదు. బావల్ని చూడబుద్ధి వేస్తుంది" అంది.

మరుసటి రోజే భార్య ఆజ్ఞ మేరకు గగనమేఘం కూతుర్ని తీసుకుని అక్కగారి ఊరెళ్ళాడు.

* * * *

అత్తమామలు, బావలు తన అందాన్ని ప్రశంసిస్తుంటే వీచికకి ఎంతైనా సంతోషం వేసింది.

"నా భార్య విపరీతమైన గారాబం వల్ల వీచిక మాట వినటం లేదు. ఇక్కడుంటే రవి, చెందూలతో పాటు చదువుకుంటుందేమోనని ఆశ" అన్నాడు గగనమేఘం.

"అయ్యో! దానికేం తమ్ముడూ! ఇంట్లో ఆడపిల్ల లేక ఇంటికి కళే లేదు. వీచిక ఉంటే అంతకంటే ఏం కావాలి?" అంది అతని అక్క రణధీరమ్మ.

గగనమేఘం వీచికని రవి, చెందూల కాన్వెంట్‌లో చేర్పించి ఊరెళ్ళిపోయాడు. కూతురి కోరిక కాదనలేక పంపించిందే కానీ తన భార్య మనసు ఎంత వెలితిగా ఉంటుందో అతనూహించగలడు.

* * * *

"ఎందుకొచ్చావు మా ఊరికి?" అన్నాడు రవి చందన్ వీచికతో.

"నిన్ను, మీ తమ్ముడిని చూడబుద్ధి వేసి [illegible]ను" అంది సిగ్గుగా.

"ఏడ్వలేకపోయావు" అన్నాడు.

చంద్రమోహన్ వచ్చి వీచిక ప్రక్కనే కూర్చుని, స్నేహంగా ఆమె భుజంపై చేయి వేసి "వీచికా! మా అన్న ఎవరితోనైనా అలాగే మాట్లాడతాడు. నువ్వు బాధ పడవద్దు" అన్నాడు.

"మరి నువ్వు కూడ అందరితో మీ అన్నలా మాట్లాడవా?" అంది.

"ఊఁహూఁ. నాకు భయం."

"మరి మీ అన్నకి లేదా ఆ భయం?"

"మా అన్న అంటేనే అందరికీ భయం."

"అలాగా? మీ అన్నయ్య చాలా గొప్పవాడేమో కదా?" అంది దూరంగా ఉన్న రవిని అబ్బురంగా చూస్తూ.

"అవును మేము మీ ఊరికి వచ్చినపుడు నీవు మమ్మల్ని బాగా ఆడించుకున్నావు. ఇప్పుడు మేము కూడ నిన్ను బాగా ఆడించుకుంటాములే. దిగులు పడకు "

"మీతో ఆడుకోబుద్ధి వేసే అమ్మని వదిలి వచ్చాను"

"పాచికా! పాచికా!" అంటూ విసురుగా వచ్చాడక్కడికి రవి

ఇద్దరూ భయంగా చూశారు.

"పిలుస్తుంటే పలకవేం? చెవుడా నీకు?" కోపంగా అన్నాడు రవి వీచికతో.

"తన పేరు పాచిక కాదు వీచిక అన్నయ్యా!" అన్నాడు చెందూ.

"ఏదో ఒకటి వెళ్ళి ఇద్దరూ నా బూట్లు పాలిష్ వేయండి".

ఇద్దరూ కథలు చెప్పుకుంటూ రవి బూట్లు పాలిష్ చేశారు.

అలా మొదలైంది వాళ్ళిద్దరూ అతనికి సేవలు చేయటం రోజూ ముగ్గురూ సైకిల్‌పై వెళతారు స్కూల్‌కి. రవి తొక్కుతుంటే వెనుక చెందూ, ముందు మరో చిన్న సీటుపై వీచిక కూర్చుంటారు ఆ తీసికెళ్ళినంతసేపూ వాళ్ళని క్రింద పడేస్తానని బెదిరిస్తాడు. సైకిల్‌ని వంకర టింకరగా పోనిస్తూ హడలగొడ్తాడు. వాళ్ళు బిక్క చచ్చిపోతూంటే పగలబడి నవ్వుతాడు. చెందూ, వీచిక గుండెలర చేత పట్టుకుని కూర్చుంటారు. క్రికెట్లో అతడే ఎప్పుడూ బ్యాటింగ్. చెందూ, వీచికలకి ఎప్పుడూ బౌలింగే గతి. వాళ్ళకి బ్యాటివ్వనే ఇవ్వడు చివరికిద్దరూ ధైర్యం చేసి తామూ బ్యాటింగ్ చేస్తామని అడుగుతే తమ్ముడి మోకాళ్ళపై బ్యాట్‌తో కొట్టాడు. వీచిక జడలు లాగాడు

* * * * *

ఒక రోజు రాత్రి ఎప్పటిలాగే చెందూ, వీచిక కథలు చెప్పుకుంటూనే నిద్రపోయారు. వీచికకి అప్పుడప్పుడూ పరుపు తడిపే అలవాటుంది. ఆ రోజు పరుపు తడిపేసింది. తెలిస్తే అరుస్తారని ఉదయం ఏడైనా లేవలేదు అలాగే పడుకుండి పోయింది ఆమె తన బట్టలని తడిపి ఉండడం కూడ చెందూ గమనించుకోలేదు లేచి ముఖం కడుక్కోవడానికి బాత్రూంకెళ్ళాడు

ఆవలించకుండానే ప్రేవులు లెక్కపెట్టే రవి ఇంకా పడుకుని ఉన్న వీచిక దగ్గరికొచ్చి, విషయం గ్రహించి "ఛీ, ఛీ" అన్నాడు ముఖం చిట్లిస్తూ

## కెనడాలో రాజ్‌కపూర్!



సుప్రసిద్ధ హిందీ చలన చిత్ర నటుడు కీర్తిశేషులు రాజ్‌కపూర్ విగ్రహాన్ని కెనడాలో ఆవిష్కరిస్తున్నారట. కెనడాలోని టొరొంటోలో నిర్వహింపబడే వివిధ భాషల అంతర్జాతీయ చలన చిత్రోత్సవం సందర్భంగా రాజ్‌కపూర్ విగ్రహావిష్కరణ జరుగుతోంది.

20 రోజులపాటు జరిగే ఈ ఉత్సవాన్ని కెనడా అంతర్జాతీయ బహు భాషల చలన చిత్రోత్సవ డైరెక్టరేట్, కెనడా ఆసియన్ మీడియా ప్రచురణలు, ప్రచార సంస్థలు సంయుక్తంగా నిర్వహిస్తున్నాయట. ఈ ఉత్సవాలను పురస్కరించుకొని మన దేశ చలన చిత్ర నటుడి విగ్రహాన్ని ఆవిష్కరించి సంస్మరించు కోవాలను కున్న కెనడా వారి ప్రయత్నం ఎంతైనా ప్రశంసనీయం. ఈ కార్యక్రమంలో మన తెలుగు చిత్ర నటులు శారద, అక్కినేని నాగేశ్వరరావు, కమల్ హాసన్, జయప్రద తదితరులు పాల్గొంటున్నారు.

వీచికకి ఏం చేయాలో తోచలేదు.

"ఇలాంటివి మా ఇంటా వంటా లేవు. అందరికీ చెబుతానుండు" అన్నాడు.

అమాంతం అతని కాళ్లపై పడి "నన్ను రక్షించు బావా!" అంది చందమామ కథలు గుర్తు తెచ్చుకుని.

తటాలున వెనక్కి జరిగి, ముక్కు మూసుకుని "దూరం, దూరం" అన్నాడు.

"ఎవరికీ చెప్పకు చెందూ అన్నయ్యా!" అంది.

"అదేం పిలుపు? ఉండు. ఇప్పుడే అందరికీ చెబుతాను" అంటూ హాల్లోకెళ్లి "మమ్మీ! డాడీ ఇలా రండి. ఓ విషయం చెబుతాను" అని గట్టిగా అరిచాడు.

చెందూ కూడ తల్లిదండ్రులతో ఆశ్చర్యంగా వచ్చాడు.

"మీరు చెందూ మంచివాడనుకుంటున్నారా? ఈ రోజు వాడు చేసిన వెధవ పని చూడండి. పరుపు తడిపేశాడు. పాపం, ఆ పిల్ల దాని గౌను కూడ తడిసిపోయింది".

వీచిక నక్కి చూస్తుందల్లా వచ్చి, చెందూని సమీపించి, అతన్ని ముక్కుతో ఓసారి పీల్చి, చప్పున దూరం వెళుతూ "అవును చెందూ! నీ దగ్గర వాసన వేస్తూంది" అంది.

తల్లిదండ్రులు చెందూని బాగా చివాట్లు వేస్తే చెందూ ఇంకెప్పుడూ అలాంటి పని చేయనని మరీ మరీ చెబుతూ క్షమార్పణలు కోరాడు.

వీచిక రవిని వంటరిగా కలుసుకుని రక్షించినందుకు "థాంక్స్ రవీ!" అంది.

"శరణన్న వారిని రక్షించక పోవడం నా డిక్షనరీలో లేదు"

"చందమామ కథల్లో దేవుడు కూడ అంతే. నీకన్నీ దేవుడి బుద్ధులే రవీ!"

"రవీ ఏమిటి? నీకంటే పెద్దవాడిని పేరు పెట్టి పిలుస్తావా?"

"మరి? పోనీ, ఊరు పెట్టి పిలవనా? విశాఖపట్నం అననా?"

"ఛట్. బావా అను"

"అలాగే. నీకు కోపం వస్తుందేమోనని అలా పిలవడం లేదు. ఇక నుంచీ అలానే పిలుస్తాన్లే. పోనీ 'భగవంతుడూ!' అననా?"

"చీరేస్తాను నాలుకని. బావా అని అఘోరించు. భగవంతుడిననే భక్తి భావం మనసులో ఉంటే చాలు".

"అలాగే బావా!" అంది చేతులు జోడించి భక్తిగా

"పర్లేదు. నీలో వృద్ధిలోకొచ్చే లక్షణాలు కనిపిస్తున్నాయి. బాగుపడతావ్లే. నా ధ్యానం చేసుకో" అని వెళ్లిపోయాడు.

వీచిక భక్తిగా అతడు నిల్చుండిన చోటుని వంగి కళ్ల కద్దుకుంటూండగా చెందూ పకపకా నవ్వుతూ వచ్చి "నీవే పరుపు తడిపి నాపై చెబుతావా?" అన్నాడు.

"భయం వేసి చెప్పలేదు చెందూ! నీకు పరుపు తడిపింది నేనేనని తెలుసా?" అంది ఆశ్చర్యంగా.

## మరదలా! మరదలా!

"లక్షణంగా తెలుసు"

"మరి అత్తయ్యకీ, మామయ్యకీ చెప్పలేదే?"

"నాకు నిన్ను బాధపెట్టడం ఇష్టం లేదు. నీవంటే నాకిష్టం. నువ్వెప్పుడూ సంతోషంగా ఉంటే నాకు బావుంటుంది"

ఒక బావ అలా రక్షిస్తే మరో బావ ఇలా రక్షించాడు.

"నేనంటే ఇష్టమా? ఎందుకని?" అంది

"ఇష్టమా? అది ఇష్టం కూడ కాదు. ఆరాధన చందమామ కథల్లో భక్తులు దేవతని ఆరాధిస్తారే, అటువంటిది. నీవు నా దేవతవి. నేను నీ భక్తుడిని నిన్ను మనసులో ధ్యానిస్తుంటే నాకెక్కడ లేని ధైర్యమూ వస్తుంది"

వీచికకి నోట మాట రాలేదు. ఒక బావ తనని భక్తురాలిగా చేసుకుంటే మరో బావ తనకే భక్తుడయ్యాడు.

* * * * *

ఆభరణమ్మ నెలకోసారి వచ్చి కూతుర్ని చూసి వెళుతూంది. కాలం గడుస్తూండగా వీచిక పెద్దమనిషయింది. ఆభరణమ్మ కూతుర్ని కొద్ది కాలం తన దగ్గరే ఉంచుకుంటానని పిల్చుకుపోయింది. చిన్నప్పటి నుంచీ దూరంగా వున్న తల్లి ప్రేమని వదులుకో లేక వీచిక నాలుగేళ్లు తల్లి దగ్గరే ఉండిపోయింది. ఈ నాలుగేళ్లూ వీచికలో మానసికంగానూ, శారీరకంగానూ చాలా మార్పులొచ్చాయి. బంగారు తీవెలా తయారయింది.

సన్నటి పొడవైన విగ్రహం ఆమెది. పెద్ద కళ్లు, చక్కటి ముక్కు, వత్తుగా ఉండే పొడవైన నల్లని వెంట్రుకలు, ఛామన ఛాయ కంటే ఎక్కువ, తెలుపు కంటే తక్కువ అయిన శరీర ఛాయ.... ఇవీ ఆమెకు అందచందాలు. మాట్లాడితే వీణ మీటినట్టే ఉంటుంది.

తండ్రిలా పాడటం, తల్లిలా కథలు వ్రాయటం నేర్చుకుంది.

తల్లి గారాబంలో మునిగి తేలుతున్నా వీచిక ఏ క్షణమూ భగవంతుడిని గానీ, భక్తుడినీ గానీ మరిచిపోలేదు.

చెందూ భక్తితో ఉత్తరాలు వ్రాసేవాడు. బదులిచ్చేది. వారి కలం స్నేహం ఆ నాలుగేళ్లలో ఎప్పుడూ ఆగిపోలేదు.

ఒకసారి చెందూ తను, రవి తీయించుకున్న ఫోటోలు పంపాడు. ఆ ఫోటోలు ఎంత చూసినా వీచికకి తనివి తీరలేదు. కొద్దిసేపు రవి ప్రక్కన, కొద్దిసేపు చెందూ ప్రక్కన తనని ఊహించుకుంది. రెండు ఊహలు బావున్నాయి. తనకి ఎవరంటే ఎక్కువ ఇష్టమో తెలడంలేదు. వాళ్లిద్దరిలో మాత్రం చెందూకే తనంటే ఎక్కువ ఇష్టం. రవికి కొంచెం ఇష్టం అంతే.

మళ్లీ తల్లితో చెప్పింది- "అమ్మా! నాకు బావల్ని చూడ బుద్ధవుతోంది వెళ్తాను".

కూతురి మాటకు ఎదురుందా? ఆభరణమ్మ భర్తను గదిమి కూతుర్ని తీసుకు వెళ్లేలా చేసింది. ముందుగానే లెటర్ వ్రాయటం వల్ల చెందూ వచ్చి రిసీవ్ చేసుకున్నాడు. చెందూ మానసికంగా అప్పుడెంతో ఇప్పుడూ అంతే. అదే చిరునవ్వు, అదే స్నేహభావం.

"ఈ నాలుగేళ్లలో నేను ఏ క్షణమూ నిన్ను మరిచిపోలేదు తెలుసా?" అన్నాడు.

"మీ అన్నయ్య కూడానా?" అంది ఆత్రుతగా.

"వాడికసలు నువ్వు గుర్తే లేవు. ఇప్పుడు వాడికి చాలామంది గర్ల్ ఫ్రెండ్స్ ఉన్నారు" అన్నాడు.

వీచికకి చాలా బాధవేసింది

"వాళ్లంతా ఎవరు? వాళ్లకి నాలాగే సంగీతం వచ్చా?"

"కాదు వాడితో పాటు మెడిసిన్ చదువుతున్నారు"

వీచికకి ఈర్ష్యగా అనిపించింది.

"నేను వ్రాసిన కథలు పంపించానే, చదివావా? మీ అన్నయ్య కూడ చదివాడా?"

"నేను రావడం కాస్త ఆలస్యమై ఉంటే చింపి పారేసే ప్రయత్నంలో ఉండినాడు. ఎలాగో గుంజుకున్నాను చాలా బావున్నాయి. నీలో అంత ప్రతిభ ఉందని నాకు తెలియదు. చాలా బావున్నాయి ఆ కథలు. అంత తెలివి ఉన్న దానివిగా కనిపించవు పైకి. నేనే పత్రికలకి పంపాను నీ కథల్ని. నెలపైనే అయింది. ఇంకా రిప్లై రాలేదు. ప్రచురితమైతే రచయిత్రిగా నీకు పేరొస్తుంది. నువ్వో గొప్ప రచయిత్రివి అవాలని నీ భక్తుడిగా నా ఆకాంక్ష".

"నీ ప్రేమలో వెయ్యో వంతుండినా మీ అన్న కూడ నీలాగే నా భక్తుడయ్యే వాడు" అనుకుంది మనసులో.

రవిని చూసిన తర్వాత నిరాశ నామరూపాల్లేకుండా పోయింది. తనని చూస్తూనే మొదట అసలే పెద్దవైన కళ్లు మరీ పెద్దవి చేసి ఆశ్చర్యంగా చూశాడు.

"ఈ పిల్ల ఆ పిల్లేనా? బాప్‌రే.... నాలుగేళ్లకే

## పూజా తల్లి అవాక్కు

**పూజా తన బాయ్ ఫ్రెండ్‌తో బెడ్‌రూంలో వుండగా తల్లి రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకుందట. ఇదేంపని అని కూతుర్ని నానా చీవాట్లు వేసింది తల్లి ప్రొతిమా బేడీ. నువ్వు యిదివరకల్లా చేసిందే నేను యిప్పుడు చేస్తున్నా తప్పేంటి అని పూజా అనేప్పటికి తల్లి అవాక్కయిపోయింది. పోదూ మరి!**

ఎంత మారిపోయింది?" అన్నాడు.

నిజానికి అతనిలో కూడ నాలుగేళ్ళలోనే చాలా మార్పు వచ్చింది. పచ్చగా ఉండే అతని ఛాయ తెలుపుకి తిరిగింది. చాలా పొడవయ్యాడు. ఇంకాస్త వళ్ళు చేశాడు. హెయిర్ స్టైలే మారిపోయింది. ఆ అజానుబాహుని మగసిరితో కూడిన స్త్రీకి మించిన అందాన్ని చూస్తే ఏ స్త్రీ చెక్కిళ్ళలోనైనా గులాబులు ఇట్టే పూస్తాయి. నిల్చుంటే వాళ్ళమ్మ మాట్లాడేటపుడంతా తల బాగా ఎత్తి మాట్లాడుతుంది.

వీచిక చిన్నప్పటిలా అతనితో కొద్దిగా కూడ మాట్లాడలేక పోయింది. చెందూతో పాటు చెందూ రూములో కెళ్ళి పోయింది.

అది మొదలు తారస పడినపుడంతా అతని చూపులు తనని తదేకంగా వెంటాడ్డం గమనించింది.

ఒక రోజు సోఫాలో కూర్చుని టి. వి. చూస్తుంటే వచ్చి ప్రక్కనే ఆనుకుని కూర్చున్నాడు.

సిగ్గు ముంచుకొచ్చింది. తల వంగిపోయింది.

"నన్ను చూస్తే ఎందుకలా అష్ట వంకర్లు తిరుగుతావు? నిన్నేమీ కొరుక్కు తిననులే. ఫ్రీగా ఉండు".

గులాబులు పూచిన చెక్కిళ్ళతో వెళ్ళిపోతూంటే కాలు అడ్డంగా చాపాడు. తట్టుకుని సోఫాలో దభిల్లున పడింది.

"చిన్నప్పుడు వద్దన్నా కథలు చెప్పి ప్రాణాలు తీసేదానివి. ఇప్పుడసలు నోరే విప్పవే?"

గొంతు పెగుల్చుకుని అంది- "నువ్వు కూడ చిన్నప్పుడు సరిగా మాట్లాడే వాడివి కాదు. తిట్టి కొట్టేవాడివి.... ఇప్పుడు నేను మాట్లాడకున్నా మాట్లాడుతున్నావు. అప్పుడేమైనా తప్పులు చేస్తుండేదాన్నా?" అనడిగింది.

"ఊఁహూ. అందుకని కాదు. అప్పుడేమో చిన్నపిల్లవి. అందుకే మాట్లాడేవాడిని కాను?"

"మరి ఇప్పుడో?"

"పెద్దయ్యావుగా?"

"అయితే?"

"ఏం చెయ్యను మతిపోతూంటే?"

చప్పున లేచి వెళ్ళిపోయింది వీచిక. చెందూతో జరిగింది చెప్పింది.

చెందూ ఫక్కున నవ్వి "నిజంగా నాక్కూడ ఆశ్చర్యంగా ఉంది. ఏది ఏమైనా ఇప్పుడు నువ్వు అన్నయ్యని బాగా ఆకర్షిస్తున్నావు" అన్నాడు.

ఒకరోజు చెందూ, వీచిక కథలు చెప్పుకుంటున్నారు. రవి తన రూములో చదువుకుంటున్నాడు. కరెంటుపోతే కేండిల్ తెచ్చి పెట్టమని రవి తమ్ముడిని కేకేశాడు. చెందూ కేండిల్‌ని వీచికకిచ్చి పంపాడు.

కేండిల్ ఇస్తూంటే "నువ్వొచ్చావ్? నీ భక్తుడికి కాళ్ళు పడిపోయాయటనా?" అన్నాడు.

బదులివ్వక వెళ్ళిపోతుందల్లా టీపాయ్ తట్టుకుని అతనిపై పడిపోయింది.

చప్పున పొదివి పట్టుకుని "నెమ్మది, నెమ్మది" అన్నాడు ఆసరా ఇస్తూ.

లేచి వెళ్ళబోయింది.

ఆ చీకటి, ఆ ఏకాంతం, మెత్తగా తగిలిన ఆ నాజూకు శరీరం, చిన్న పిల్ల కదా, ఒక్కసారి... ఏమిటో అన్న భావన... అన్నీ అతన్ని రెచ్చగొట్టాయి. రెండు చేతులతో ముఖాన్ని దగ్గరికి తీసుకుని పెదవులకి ప్రక్కగా చెక్కిలిపై ముద్దు పెట్టుకున్నాడు. వదిలేశాడు.

రివ్వున పరిగెత్తుకుంటూ వచ్చిన వీచికని అడిగాడు చెందూ-


"అన్నయ్య నీ భక్తుడై పోయాడా?"

"లేదు. నేనే భక్తురాలినని మరోసారి నిరూపించాడు. ఆ స్వామి లీలలే అనిర్వచనీయం" అంది అరమోడ్పు కనులతో పరవశంగా.

* * * * *

వీచిక తనని పెళ్ళి చేసుకోవలసిందిగా రవికి చెందూతో చెప్పించింది.

రవి ఇంతెత్తున ఎగిరి పడ్డాడు. తనకి ఆమె అంటే




ఇష్టమేలేదు పొమ్మన్నాడు.

వీచికకంటే ముందు చెందూ కృంగిపోయాడు.

రవి వీచికని తప్పుకు తప్పుకు తిరిగేవాడు.

ఎందుకలా చేస్తున్నావని చెందూ అడిగితే వీచికకి వినిపించేలా "ఆ పిల్లంటే నా కసహ్యం" అన్నాడు.

వీచిక ముఖం పాలిపోయింది.

షాక్‌మీద షాక్‌లాగ తల్లికి సీరియస్‌గా ఉందని అప్పుడే టెలిగ్రామ్ వచ్చింది.

చెందూ వీచికని పిల్చుకుపోయాడు.

* * * * * *

ఆభరణమ్మ మంచంలో స్పృహలేని స్థితిలో పడి ఉంది. ఆమెకి సమీపంలో కూర్చుని గగనమేఘం ఆడదానిలా రోదిస్తున్నాడు.

అతి కష్టంపై ఆభరణమ్మ కూతుర్ని దగ్గరికి తీసుకుని మాట్లాడటానికి ప్రయత్నించింది. విఫలురాలైంది.

చెందూకి కూడ ఆమె పరిస్థితి కన్నీరు తెప్పించింది.

కాసేపటికే రవి కూడ తల్లిదండ్రులతో వచ్చాడు. రవి ఆమెను పరీక్షించాడు.

గగనమేఘాన్ని చాటుకి తీసుకు పోయి "అత్తయ్య మరో వారంకంటే బ్రతకదు మామయ్యా!" అన్నాడు.

గగనమేఘం వలవలా ఏడుస్తూ "అవును బాబూ! ఇక్కడి డాక్టర్లు కూడ అదే అన్నారు. నేనూ ఇంత విషం మ్రింగి దానితో పాటే పోతే బావుంటుంది" అన్నాడు.

"పోయేవాళ్ళందరితోనూ మనమూ పోతామా మామయ్యా? ఈ చివరి రోజుల్లో మీరామె దగ్గర ఏడ్వకుండా ఆమె ప్రశాంతంగా పోయేలా చూడండి. అత్తయ్య కోరికలన్నీ కనుక్కుని తీర్చేయండి" అన్నాడు.

గగనమేఘం భార్యని అడిగితే తనకూతురు రవిని ఇష్టపడుతోన్న విషయం తనకి తెలుసునని, రవి తన కూతుర్ని పెళ్ళి చేసుకోవాలని కోరింది.

రవి ఇరకాటంలో పడ్డాడు.

అతనికి వీచికని పెళ్ళి చేసుకునే ఉద్దేశం ఎప్పుడూ లేదు. ఆమె అందం చూసి కాస్త మోహితుడయ్యాడంతే.

చివరికి చేసుకోవడానికే నిర్ణయించుకున్నాడు.

ఈవిడెలాగూ వారం రోజుల్లో పోతుంది కదా, ఆవిడ తృప్తి కోసం మెడలో తాళికట్టి, ఆవిడ పోతూనే మళ్ళీ త్రెంచేస్తే సరి. తర్వాత చెందూని చేసుకోమంటే సరిపోతుంది.

అలా ఆలోచించి అంగీకారం తెలిపాడు.

పెద్దలందరి ముందూ వీచిక మెడలో మూడుముళ్ళు వేశాడు.

* * * * * *

రేపో, మాపో పోతూన్న తల్లిపై పడి గుండెలు

పగిలేలా ఏడుస్తున్న వీచికని చూస్తే అతనికి నిజంగానే జాలివేసింది. అక్కున చేర్చుకుని కన్నీళ్ళు తుడిచాడు.

ఆవిడ ఎంత త్వరగా పోతుందా, తెగత్రెంపులు చేసుకుందామా అని ఎదురు చూస్తున్న రవి తలక్రిందులయ్యాడు.

ఆ ఊరి డాక్టర్ల ట్రీట్‌మెంట్‌తో కోలుకోని ఆభరణమ్మ అల్లుడిచ్చిన మందులతో వారం రోజుల్లో పోవాల్సింది పది రోజులైనా పోకపోవడమే కాక మంచంపై లేచి కూర్చోగల్గింది. మరో రెండు రోజుల్లో లేచి నడవడం మొదలుపెట్టింది. ఇంకో రెండు రోజుల్లో ఎప్పటిలా భర్తను నంజుకుతినడం మొదలుపెట్టింది.

అందరూ విభ్రాంతులయ్యారు.

"అమ్మాయిని కాపురానికి తీసుకుపో నాయనా!" అంది అల్లుడితో.

రవి జుట్టు పీక్కున్నాడు.

చేసేదిలేక వీచికని తీసుకు వెళ్తూంటే "అమ్మాయికి వైవాహిక జీవితం క్రొత్తకదా? కొద్ది రోజులు అమ్మాయి దగ్గరుండి వస్తాను" అని వెళ్ళింది వాళ్ళతో పాటు.

★ ★ ★ ★ ★ ★

రవికి తల్లీ కూతుళ్ళపై పీకలదాకా కోపం ఉంది.

వీచికని తన రూములోనికి రావద్దని చెబితే ఆభరణమ్మ కూతుర్ని అదేపనిగా ముస్తాబుచేసి పంపించసాగింది.

రవి ఇంటికే రావడం మానుకున్నాడు. ఏ రెండు వారాలకో, మూడు వారాలకో వస్తాడు.

ఆభరణమ్మ ఎంతకీ తిరిగి రాకపోతే గగనమేఘం పిల్చుకు పోవడానికి వచ్చాడు.

"పిల్లముండ కడుపున ఓ కాయ కాయనీయండి వస్తాను" అంది.

గగనమేఘం వెళ్ళిపోయాడు. అతడికి కూడ భార్యని తీసకెళ్ళాలని లేదు. బ్రతికింది. అంతేచాలు. ఇప్పుడతడు సంగీతం పాఠాలు హాయిగా చెప్పుకోగల్గుతున్నాడు.

## మరదలా! మరదలా!

"ఈవిడ బ్రతికి నన్ను చంపుతోంది. నేరకపోయి మందులిచ్చాను" నుదురు కొట్టుకునేవాడు రవి.

★ ★ ★ ★ ★ ★

ఒక రోజు చెందూ రవితో అన్నాడు–

"అన్నయ్యా! నువ్విలా చేయటం ఏమీ బావో లేదు. నిన్ను నమ్ముకున్న అమ్మాయి జీవితాన్ని వ్యర్థం చేస్తావా? భర్తగా ఆమెకి న్యాయం చేకూర్చు."

"బావుంది ఇప్పుడేం అన్యాయం చేశాను తనకి?"

"ఆమెతో కాపురం చేయడం లేదు నువ్వు".

"చేస్తున్నాగా?"

"ఎక్కడ చేస్తున్నావు? నీకంతగా ఇష్టం లేకుంటే చెప్పు. నేనన్నా చేస్తాను వీచికతో కాపురం. పాపం, వీచిక తల్లి కావాలని అత్తయ్య పడుతున్న ఆరాటం చూస్తుంటే గుండె తరుక్కుపోతోంది"

"ఆ పని చెయ్. పుణ్యముంటుంది"

"నిజంగానే అంటున్నావా ఆ మాట?"

"మనస్ఫూర్తిగా అంటున్నాను. ఇప్పుడే యాభైవేలు చెక్కు వ్రాసిస్తాను. ఇద్దరూ హనీమూన్‌కి వెళ్ళిరండి"

"రాసివ్వు అయితే. వెళతాం"

రవి వ్రాసిచ్చాడు.

★ ★ ★ ★ ★ ★ ★

చెందూ, వీచిక వెళ్ళిపోయే ప్రయత్నంలో ఉన్నారు.

వాళ్ళేమి చెప్పి వెళ్తున్నారని రవి ఆభరణమ్మని అడిగితే "ఎవరో రచయితల్ని కలుసుకోవాలని ఊర్లు తిరిగి వస్తామని చెప్పారు" అంది.

రవి తల పంకించి తన గదిలోనికి వచ్చాడు. రవివి పేంటూ, షర్టూ వేసుకుని ఉన్న వీచిక నవ్వింది.

"మళ్ళీ వచ్చేస్తూనే ఇచ్చేస్తాను. పరిగెత్తాలనుకుంటే బాగా పరిగెత్తవచ్చుని తీసుకుపోతున్నాను." అని చెప్పింది.

అతడు తన బట్టలు వేసుకున్నందుకు అరుస్తాడనుకుంటే అరవలేదు. పైగా కళ్ళు పెద్దవిచేసి చూశాడు.

ఆ డ్రస్సు వీచికకి ఎంత బాగా నప్పిందో రవి పురుష హృదయానికేగానీ వీచికకి అర్థం కాలేదు.

అతడలా చూస్తుండగానే చెందూ వచ్చి వీచికని భుజాల చుట్టూ చేయివేసి పిల్చుకుపోయాడు.

రవి హృదయం ఆ దృశ్యం చూసి భగ్గుమంది. వాళ్ళు మొదట బొంబేకి వెళ్తామనుకుంటూంటే విన్నాడు. వాళ్ళు వెళ్ళిం దగ్గర్నుంచీ రవి మనసు మనసులో లేదు.

ఇప్పుడు వాళ్ళిద్దరూ ఏం చేస్తుంటారు? వీచికతో కాపురం చేయమని చెందూకి మనస్ఫూర్తిగా చెప్పాడు. వాళ్ళు నిజంగా ఆ పనే చేస్తారేమో? అయ్యో! ఆ పిల్ల ఎంత బావుంది? తనుకదా ఆ పిల్లని చేసుకుంది? మరొకరి చేయి ఆ పిల్లపై పడితే తను సహించగలడా?


★ ★ ★ ★ ★ ★

మనసు కోతిలాంటిదన్నారు. రవి విషయంలో అది నిజమైంది.

రవిలాంటి వాళ్ళకి ఉన్న దానిలో ఆనందం కనిపించదు. సరికదా, వాళ్ళకి కావలసిందేమిటో కూడ అర్థం కాదు. ఏ వస్తువైనా చేయిదాటి పోయింతర్వాత అద్భుతంగా తోస్తుంది. అదే వస్తువు చేరువలో పడి మూలుగుతున్నప్పుడు దాన్ని కన్నెత్తి కూడ చూడరు.

వీళ్ళకి ఉక్రోషం ఎక్కువ. అణకువ, వద్దిక, సహనంగా ఆలోచించడము చేతకావు. వీళ్ళు గౌరవించేవారి సంఖ్య లిమిటెడ్‌గా ఉంటుంది. వీళ్ళు పెద్ద పెద్ద విషయాలకి కూడ భయపడరు. కానీ చిన్న చిన్న వాటికే విపరీతంగా చిరాకు ఫీలవుతారు. తలనొప్పి తెచ్చుకుంటారు. వీళ్ళకి కష్టాలు రాకుండా చూసుకునే ముందు జాగ్రత్త ఉండదు. కష్టాలొచ్చినా బెంబేలుపడని నిర్లక్ష్యం ఉంటుంది. అహంభావం వీళ్ళ అణువణువులోనూ జీర్ణించుపోయి ఉంటుంది. తమ అజాగ్రత్తవల్లే పరిస్థితి విషమించినా వాళ్ళా నిజాన్ని అంగీకరించరు.

వీళ్ళకి ఓటమి ఎప్పుడూ కలుగదు. అలాగే విజయం కూడ వీళ్ళని ఎప్పుడూ వరించదు. అయితే వీళ్ళ స్వభావాన్ని అర్థం చేసుకుని ఎవరైనా ప్రక్కనుండి స్ఫూర్తినిస్తే మాత్రం అంచె లంచెలుగా ఎదిగిపోతారు. అంతటి డెవలప్‌మెంట్ చాలామటుకు ఇంకెవ్వరిలోనూ సాధ్యం కాదు. ఎందుకంటే వీళ్ళలో అద్వితీయమైన శక్తి ఉంటుందిగానీ దాన్ని సరిగా ఉపయోగించుకునే సరియైన అవగాహన ఉండదు. కుదురుగా ఆలోచించే అలవాటు లేకపోవడం కూడ అందుకొక కారణం. వీళ్ళు చాలామందిని ఆకర్షిస్తారు. కానీ వీళ్ళచేత ఆకర్షించబడేవాళ్ళు అరుదుగా ఉంటారు. వీళ్ళకి ప్రేమైనా, ద్వేషమైనా విపరీతంగా ఉంటుంది. వీళ్ళకి సెల్ఫ్‌పిటీ అసలుండదు. ఓవర్ కాన్ఫిడెన్స్ బాగా ఉంటుంది. ఈ రకమైన మెంటాలిటీ వీళ్ళకి వృద్ధాప్యం వచ్చినా ఒక పట్టాన పోదు. వీళ్ళకి



సున్నితత్వము. స్పందించే గుణము బాగానే ఉంటాయి. ఒక్కొక్కసారి ఎవరూ చేయని మంచి పనులు కూడ వీళ్ళే చేస్తారు.

ఎంతటి కష్టాలొచ్చినా భయపడనివాళ్ళూ వీళ్ళే. అసలేమీ కాకున్నా జుట్టు పీక్కునేవాళ్ళూ వీళ్ళే.

ఏది ఏమైనా వీళ్ళు బ్రతికినంతకాలమూ రాయల్‌గా బ్రతుకుతారు.

* * * * *

రవి సిగరెట్‌పై సిగరెట్ కాల్చాడు. జాంపండులాంటి పిల్ల వళ్ళో వాలితే మూర్ఖంగా త్రోసేశాడు. ఇప్పుడది తమ్ముడికి దక్కింది. తనే ఇచ్చాడు. తనదైన దానిపై వాడు అధికారం సంపాదించకముందే తను దాన్ని తిరిగి చేజిక్కించుకోవాలి.

ఇక క్షణం కూడ ఆలస్యం చేయలేదు రవి. బాంబే వెళ్ళాడు. ఎపుడు బాంబే వెళ్ళినా చెందూ ఏ హోటల్‌లో దిగుతాడో రవికి తెలుసు. చెందూ లేడు. వీచిక ఒక్కతే ఉంది. బ్రెడ్డు నాక్కొంటుండింది. రవిని చూసి ఆశ్చర్య పోయింది. తర్వాత నవ్వి చెందూ ఏదో కొనుక్కు రావడానికి వెళ్ళాడని చెప్పింది. తాము మరుసటి రోజు నుంచీ కాపురం చేయబోతున్నామని చెప్పింది.

వళ్ళు చీరేస్తానంటూ నాలుగు తన్ని రవి వీచికని ఇంటికి తీసుకు వచ్చాడు. వాళ్ళు వచ్చిన కాసేపటికే చెందూ కూడా వచ్చాడు.

అన్నదమ్ము లిద్దరూ బాగా తగవు పడ్డారు. వీచిక తనదంటే తనదని కొట్టుకున్నారు.

అభరణమ్మ కలగజేసుకుని ఓ వప్పందం కుదిర్చింది. ఆ ఇద్దరిలో ఎవరు ముందుగా మూడు నెలల్లో సంగీతం నేర్చుకుని తన భర్తని మించిన సంగీత ప్రావీణ్యులవుతారో వారితోనే తన కూతురు కాపురం చేస్తుంది అని.

బావ లిద్దరూ గగనమేఘం దగ్గరి కెళుతుంటే వీచిక ఇద్దరికీ బెస్టాఫ్‌లక్ చెప్పింది.

బావ లిద్దరూ మూడు నెలల్లో సంగీతం నేర్చుకుని చిక్కి సగమై వచ్చారు. ఇద్దరూ గెల్చారు.

అలా చాలా పోటీలు పెడితే ఇద్దరూ ప్రతి దానిలోనూ గెల్చారు.

చివరికి అభరణమ్మ నిట్టూర్చి అంది, "మా పల్లెలో తంగవేలు అనే డాన్స్ మేష్టారు ఇంట్లో ఓ అమ్మాయి ఉంది. ఇద్దరూ వెళ్ళి ఆ పిల్లని తీసుకురండి. తర్వాత చెబుతాను."

ఇద్దరూ వెంటనే అభరణమ్మ పుట్టిన ఊరికి వెళ్ళారు. తంగవేలు అనే డాన్స్ మేష్టారిల్లు కనుక్కున్నారు. ఆ ఇంట్లోని అమ్మాయిని చూసి నివ్వెర పోయారు.

ఆ అమ్మాయి అచ్చు గుద్దినట్టు వీచికలాగే ఉంది.

అభరణమ్మ వ్రాసిన ఉత్తరం చదివి తంగవేలు ఆ అమ్మాయిని వాళ్ళిద్దరితో పంపడానికి అంగీకరించాడు.

"మీరు మా అత్త కేమవుతారు?" అనడిగితే "మీ అత్తయ్య, మామయ్య, నేను... ముగ్గురమూ చిన్ననాటి స్నేహితులం" అని చెప్పాడు తంగవేలు.

ఆ అమ్మాయి పేరు 'విచిత్ర' అని తెలుసుకున్నారు. అన్నదమ్ములు విచిత్రని అత్త దగ్గరికి తీసుకువచ్చారు.

ఎవరికీ తెలియని నిజాలు బైట పెట్టింది అభరణమ్మ. వీచిక, విచిత్ర తనకు పుట్టిన కవల పిల్లలని, తను చిన్ననాటి స్నేహితుడు తంగవేలుకి సంతానం లేనందున తను ఒక బిడ్డని ఇచ్చేసిందని చెప్పింది.

వీచిక రవిని చేసుకుంది కనుక చెందూని విచిత్రని చేసుకోమంది.

వీచికా, విచిత్ర ఇద్దరూ ఒకేలా ఉండొచ్చు. కానీ నేను వీచికనే ప్రేమించాను. వీచికని మానసికంగా కాక, శరీరకంగా మాత్రమే ఇష్టపడిన అన్నయ్యని విచిత్రని చేసుకోమనండి. ఆ అమ్మాయి అంతా వీచికలాగే ఉంది కాబట్టి అంగీకరించమనండి" అన్నాడు చెందూ.

రవి ఇంతెత్తున ఎగిరి పడ్డాడు.

"నేనంత కామ పిశాచిలా తోస్తున్నానా నీకు? అలాంటివాడినే అయి ఉంటే పెళ్ళి చేసుకుని ఇన్నాళ్ళయినా వీచిక చిటికెన వ్రేలు కూడా ముట్టుకోకుండా ఉంటానా?

"పెళ్ళి చేసుకుని ఇన్నాళ్ళయినా చిటికెన వ్రేలు కూడ ముట్టుకోలేదు. కానీ పెళ్ళి చేసుకోకుండానే ముద్దు పెట్టుకున్నావు. చాలదా? ఎవరికి తెలియవురా అన్నయ్యా నీ లీలలు?"

"రేయ్ చందూ! నాకు కోపం తెప్పించకు: తర్వాత నువ్వే బాధ పడతావ్."

"అయితే ఏమంటా వన్నయ్యా?"

"నేను వీచికని పెళ్ళి చేసుకున్నాను. ఆమె నా భార్య. ఇంతవరకూ వచ్చాక నిజం చెప్పక పోవడం బావుండదు. నేను వీచికని చిన్నప్పుడే ప్రేమించాను. అయితే అది ప్రేమగా అప్పుడు తెలిసేది కాదు. పెద్దయింతర్వాత తెలిసినా అందరికీ చెప్పాలంటే చెప్పబుద్ధి కాలేదు. అదీగాక ఆ ప్రేమకి పెళ్ళే పర్యవసానమని తోచేదికాదు. ఊరికే ఇష్టపడేవాడిని. మీరు నన్ను పెళ్ళిలోకి దింపేసరికి నాకు బంధించినట్లయింది. ప్రేమ స్థానంలో నే కోపం వేసింది. అందుకే తనని సరిగా చూడలేదు.

ఇప్పుడు చెబుతున్నాను. వీచికని పెళ్ళి చేసుకున్నందుకు నాకెంతో సంతోషంగా ఉంది. ఆమెని మానసికంగా ఎంత ఆరాధించానో నాకంటే నాచేత్త భంగపడ్డ నాగర్ల ఫ్రెండ్సే బాగా చెప్పగలరు. నా వీచిక ఎవరి సొంతమూ కావడానికి వీల్లేదు"

చెందూ చెమర్చిన కళ్ళతో అన్నయ్యని కౌగలించుకున్నాడు.

"అన్నయ్యా! నిన్ను నీ మనసుని వెలికితీసేలా చేయాలనే నేను కూడ అనుకుంది. నువ్వు చేసుకోమన్నా నేను వీచికని చేసుకోను. మీ ఇద్దరి గురించి నేను చిన్నప్పుడే ఎన్నో కలలు కన్నాను. అందుకే నిన్ను వీచికకి భగవంతుడిని చేసి భక్తుడిగా మిగిలిపోయాను" అన్నాడు.

"అయితే చిన్నల్లుడూ! నీకు విచిత్రని చేసుకోవడం ఇష్టమేనా?" అంది అభరణమ్మ.

"అందుకు సందేహమెందు కత్తయ్యా?" అన్నాడు చెందూ విచిత్రవైపు నడుస్తూ.

"ఇలాముగిసింది ఈ బావల కథ" అంది రవి వాళ్ళమ్మ రణధీరమ్మ.

"అది బావల కథ కాదు. మరదలి కథ. ఈ మరదలేకదా బావలిద్దర్నీ మూడు చెరువుల నీళ్ళు త్రాగించింది?" అంది విచిత్ర వీచికని నవ్వుతూ చూస్తూ.

చెందూ గట్టిగా ఈలవేసి "వీచికా, నా దేవతా! దీనిపై ఓ కథ వ్రాయి" అన్నాడు.

"మరి టైటిలో?" అంది వీచిక.

"అవును. టైటిలో? అన్నయ్యా! నువ్వయినా చెప్పు"

డాక్టర్ రవిచందన్ భయపడుతూనే నిష్క్రమిస్తూ తల త్రిప్పి చెప్పాడు-

"మరదలా! మరదలా!"



## జంతువులకు ఒబెరాయ్ డబ్బింగ్

సినిమాల్లో నటిస్తూనే అప్పుడప్పుడు సినిమా పాటలు పాడుతున్న సురేష్ ఒబెరాయ్‌కు అంతగా సినిమా అవకాశాలు లేకపోవటంతో డబ్బింగ్‌కు ఒప్పుకుంటున్నాడు. 'ఆజాద్ కి ఓర్' అనే చిత్రంలో జంతువుల మాటలు ఒబెరాయ్‌చేత పలికించారు. సినిమాల్లో ఛాన్సులు రాకపోతే ఏదో ఒకటి చెయ్యాలికదా? అందుకే దీనికి ఒప్పుకొని వుంటాడు!